# సంక్షేమ సారథి, ప్రగతి వారధి

# మంత్రి తుమ్మల

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షులు మేళ్లచెరువు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వ్యవసాయానికి దిక్సూచి, రైతులకు సంక్షేమ రథసారథి, ఆహారానికి అన్నదాత, పల్లె పరంపరకు బంగారు బాట వేసిన మన గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దార్శనికుడనే చెప్పాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవాధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు కొనియాడారు. సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనుల పురోగతిగురించి మేళ్లచెరువు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ.155 కోట్ల కొండంత బడ్జెట్ కేటాయింపుతో జిల్లా మార్కెటింగ్ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించారనీ మంత్రి తుమ్మలపై అభినందనలు కురిపింపచారు. ఈ మార్కెట్‌తో రైతన్నలు పండించిన పంటలకు లాభసాటి ధరలు రావాలన్నదే లక్ష్యంగా మంత్రి తుమ్మల కృషి చేశారని మేళ్లచెరువు అన్నారు. రూ.155.3కోట్ల వ్యయంతో ప్రారంభమైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ మార్కెట్ నిర్మాణంతో సౌకర్యవంతమైన ట్రాన్స్‌పరెంట్ షెడ్లు, శీతల గోదాముల నిర్మాణం, రైతన్న సరుకులకు భద్రత కలిగించే అత్యాధునిక వసతులు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రహదారి విస్తరణ జరుగుతుందన్నారు. ఇది కేవలం మార్కెట్ మాత్రమే కాదు రైతు, ఉద్యోగి, వ్యాపారి, కార్మికుడు, అన్నదాతకు అభ్యున్నతికి ప్రతీక అని మేళ్లచెరువు కొనియాడారు. రాబోయే సంక్రాంతికి ఖమ్మం పట్టణానికి మణిహారంగా వెలుగొందనున్న మన నూతన వ్యవసాయ మార్కెట్ తలమానికంగా ఉంటుందని మేళ్లచెరువు వెంకటేశ్వరరావు అన్నారు.

### పావన గోదావరికి నడకలు నేర్పిన తుమ్మల

భద్రాద్రి జిల్లా మీదుగా ప్రవహిస్తూ పరవళ్లు తొక్కుతున్న పావన గోదావరికి నడకలు నేర్పిన తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా నేలపై గోదారమ్మ నీటిని మళ్లించి ఒకే ఖమ్మం జిల్లాలో కృష్ణా, గోదావరి నదీ జలాలకు నడకలు నేర్పారని మేళ్లచెరువు అన్నారు. అందుకే రూ.75 కోట్ల తో కృష్ణా గోదావరి జలాల అనుసంధానం చేసి, రూ.75 కోట్లతో లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు అందించిన మహాత్ముడని మేళ్లచెరువు కొనియాడారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు...! 145 కిలో మీటర్లు ప్రవహించి ఖమ్మం జిల్లా చేరుకున్న గోదావరి నదీ జలాలతో ఎన్నెస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి నీటితో ఖమ్మం జిల్లా పంట పొలాలకు పచ్చకోక కట్టారని కీర్తించారు. దీంతో వైరా రిజర్వాయర్ కు 1500 క్యూసెక్కుల గోదావరి జలాలు రావడంతో సంబరాలు చేసుకుంటున్న ఖమ్మం జిల్లా రైతాంగం తుమ్మలకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఇంతటి ఘన కార్యం చేసిన మంత్రి తుమ్మల కు రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతాంగం జీవితాంతం రుణపడి ఉంటామని చెపుతున్నారని మేళ్లచెరువు అన్నారు. ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు. ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్దాలు చేయాల్సిన పని లేదు. సాగునీటి కోసం ఆందోళనలు. ఉద్యమాలు చేయాల్సిన పని లేదు. సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టుకోవాల్సిన పని అసలే లేదు. ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలలు ప్రవహించ బోతున్నాయి. ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటల తో కళకళలాడ బోతున్నాయి. ఖమ్మం జిల్లా కృష్ణా గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది. ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శాశ్వత విముక్తి లభించింది. ఇంతకాలం చెంతనే గోదావరి ప్రవహిస్తున్నా.. లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా చుక్క నీరు కూడా వ్యవసాయానికి వినియోగించుకోలేదని దుస్థితి ఖమ్మం జిల్లా రైతాంగానిది. ఉత్తుంగ తరంగ ఘోషతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఖమ్మం జిల్లా ను ఒరుసుకుంటూ వెళుతున్న గోదావరి ని చూస్తూ ఉండటం తప్ప చుక్క నీరు కూడా వినియోగించుకోలేక పోయారు. దశాబ్దాల తరబడి ఖమ్మం జిల్లా రైతాంగం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరి జలాలలో పసిడి పంటలు పండించాలని కలలు కంటున్నారు. ఇప్పుడు ఆ కల నిజమయింది. దశాబ్దాల స్వప్నం సాకారమయ్యింది. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. వృధాగా పోతున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఖమ్మం జిల్లా రైతాంగాని కి అందించటం కోసం మంత్రి తుమ్మల చేసిన కృషి ఫలించింది. తుమ్మల సంకల్పంతో ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాల కు శాశ్వత విముక్తి లభించింది. ఎన్నికల సమయంలో తుమ్మల స్పష్టంగా చెప్పారు....గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం పాదాలు కడుతానని....సీతారామ ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించటం తన జీవిత లక్ష్యమని తుమ్మల చెప్పారు. ఆయన చెప్పిన విధంగా నే నేడు గోదావరి జలాలలు ఖమ్మం జిల్లాలో పరవళ్లు తొక్కుతున్నాయి. జిల్లాలోని బీడు భూములలో గోదావరి జలాలలు పరుగులు పెడుతున్నాయి. కేవలం రూ.75 కోట్ల రూపాయల వ్యయంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా కు తరలించే విధంగా రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేసిన జయహో తుమ్మల ..

